ఆంధ్రజ్యోతి

మా అక్షరం మీ ఆయుధం

# తక్కువ ఖర్చుతో వైద్యవిద్యను అందిస్తున్నాం

## బెలారస్ ఎంబసీ సెకండ్ సెక్రటరీ ఐగోర్ పిలిపెంకో



సమావేశంలో మాట్లాడుతున్న ఐగోర్ పిలిపెంకో

**ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ :** ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి సదుపాయాలతో వైద్య విద్యను అందిస్తున్నామని, ఈ కారణంచేతనే తమ దేశానికి ప్రతి సంవత్సరం 10 వేల మందికి పైగా విద్యార్థులు వస్తున్నారన్నారని బెలారస్ ఎంబసీ సెకండ్ సెక్రటరీ ఐగోర్ పిలిపెంకో తెలిపారు. బెలారస్ (యూరోప్)లో వైద్యవిద్య పట్ల అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో తాజ్‌బంజారా హోటల్‌లో మెడికో అబ్రాడ్ సంస్థ శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఐగోర్‌తో పాటుగా గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ అడ్మిన్‌స్ట్రేటివ్ మేనేజర్ మెరీనా, మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ రాజారాం పాల్గొన్నారు. భద్రత, నాణ్యమైన విద్యా ప్రమాణాలు, జీవితం పరంగా యూరోప్‌లో అత్యుత్తమ స్థానంలో బెలారస్ ఉందని ఐగోర్ తెలిపారు. భారతీయ విద్యార్థుల నుంచి వైద్య విద్యకు అధిక డిమాండ్ ఉందని రాజారాం చెబుతూ గోమెల్ స్టేట్ మెడికల్‌లో ఓ సెమిస్టర్‌కు రూ.1.37 లక్షలు ఖర్చవుతుందన్నారు.

17-July-2016, Sunday

Event of Medico Abroad, Hyderabad, India